# 100 పుస్తకాలు

## పరామర్శ - విమర్శ

తెలకపల్లి రవి



ప్రజాశక్తి బుక్‌హౌస్

# వంద పుస్తకాలు

## పరామర్శ - విమర్శ

తెలకపల్లి రవి

ప్రజాశక్తి బుక్‌హౌస్
ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణమండపం దగ్గర
హైదరాబాద్-20. ఫోన్ : 040 - 27660013

69897

ప్రచురణ సంఖ్య : 1235

ప్రథమ ముద్రణ : జనవరి, 2012

వెల : ₹. 200

ప్రతులకు

ప్రజాశక్తి బుక్‌హౌస్

1-1-187/1/2, చిక్కడపల్లి, హైదరాబాద్-20. ఫోన్ : 27608107

బ్రాంచీలు

హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, ఖమ్మం,

హన్మకొండ, నల్గొండ, గుంటూరు

ముద్రణ

ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్

# విషయసూచిక


| | | |
|---|---|---|
| | ముందుమాట | 8 |
| 1. | విజ్ఞాన యుగంలో విశ్వాసాలు | 10 |
| 2. | 'వీరతెలంగాణా' వాస్తవాలివే! | 13 |
| 3. | టీవీ జర్నలిజ దీపిక | 17 |
| 4. | చిన్న పుస్తకం, గొప్ప జీవితం... | 20 |
| 5. | భగవద్గీత భారత చరిత్ర | 23 |
| 6. | వార్తల వెనుక కథ | 27 |
| 7. | మిట్టూరోడి ఆల్ఇన్ వన్ | 31 |
| 8. | విముక్తి కోసం విద్య | 34 |
| 9. | జాషువా జయగీతిక! | 37 |
| 10. | మన ఇంగ్లీషు! | 40 |
| 11. | మార్క్స్ మహనీయ జీవితం | 43 |
| 12. | మరపురాని మానవ గాథాలహరి | 46 |
| 13. | జాతిపిత పెద్ద కొడుకు ! | 49 |
| 14. | నవరత్నాలు - ఘన చిత్రాలు | 52 |
| 15. | అర్థరాత్రి స్వతంత్రం - అంతులేని కల్లోలం | 55 |
| 16. | దుష్ట రాజ్యం - భ్రష్ట రూపం | 59 |
| 17. | పాతిక నవలల పరామర్శ | 63 |
| 18. | వేగంగా చదివేందుకు.... | 67 |
| 19. | ఎన్నెన్నో రామాయణాలు అవే పాత్రలు, వేర్వేరు కథలు.. | 71 |
| 20. | దృఢ సంకల్పమే 'పరుసవేది' | 74 |
| 21. | అభివృద్ధి : అర్థం, పరమార్థం | 77 |
| 22. | ఆధునికాంధ్ర కవితా దర్శిని | 81 |
| 23. | అమరావతి కథాహారతి | 84 |

| | | |
|---|---|---|
| 24. | చలింపజేసే శరత్ జీవితం | 87 |
| 25. | బ్రాహ్మణ్యంపై బ్రహ్మాస్త్రం | 91 |
| 26. | చిరయశస్వి చిర్రావూరి | 95 |
| 27. | కాలజ్ఞానమిచ్చే కేలండర్ కథ | 99 |
| 28. | ప్రవృద్ధ పాత్రికేయుని ప్రసిద్ధ కథనాల వెనుక.... | 103 |
| 29. | బుల్లితెర వెనక అల్లిక - అమరిక | 107 |
| 30. | పురాతన నామాల ఫ్లాష్‌బ్యాక్ | 111 |
| 31. | భాషా ప్రయుక్త సమైక్య రాష్ట్రాలు | 114 |
| 32. | విశ్వ విప్లవకారుని యువ ప్రస్థానం | 118 |
| 33. | ప్రపంచీకరణలో మహిళాపర్వం | 122 |
| 34. | మరుపురాని తార మనోజ్ఞస్మృతులు | 126 |
| 35. | ప్రజా స్వరాలు - ప్రణయ రవాలు | 130 |
| 36. | విశ్వ మేధావి విలువైన భావాలు | 134 |
| 37. | తెలుగునాట ఎర్రబావుట | 137 |
| 38. | ఆదివాసుల్లో అగ్నికణం - అక్క సమరస్మృతులు | 141 |
| 39. | అభాగ్య బాలుని అపురూప ప్రపంచం... | 145 |
| 40. | విశ్వ విజ్ఞాన వీక్షణం | 148 |
| 41. | ఓట్ల గణాంకాలు సీట్ల పురాణాలు | 151 |
| 42. | సమగ్ర వ్యాసావళి | 154 |
| 43. | అస్తిత్వానికి ఆరంభం - ఆశయాలకు ఆలంబం | 157 |
| 44. | అభివృద్ధి జపమా - అట్టడుగు జనమూ... | 161 |
| 45. | సమాచార ఖజానా - మేధకు నజరానా | 165 |
| 46. | ఆల్‌రౌండర్ ఆరుద్ర సమగ్ర దర్శనం | 169 |
| 47. | రాజీవ్ హత్యలో రాక్షస వ్యూహాలు | 173 |
| 48. | దేవులపల్లి పాటలతోట | 177 |
| 49. | వందేళ్ల చరిత్ర సారం | 180 |
| 50. | గాన కోకిలల గాథా లహరి | 184 |
| 51. | అవగాహన, అవలోకన | 188 |
| 52. | అమెరికా వ్యూహంలో జూనియర్ భాగస్వామ్యం! | 192 |

| | | |
|---|---|---|
| 53. | సిప్రాలి మహాకవి హాస్యకేళి! | 196 |
| 54. | నాయిన కవితారాధన | 200 |
| 55. | మాటల బాట భాష బావుటా | 203 |
| 56. | రచయిత మెదడుకు మేత | 207 |
| 59. | విజయాలకు సోపానం వ్యాపార వ్యూహం | 211 |
| 60. | 75 ఏళ్ల తెలుగు సినీ సంచారం | 215 |
| 61. | 'చండాలం' చరిత్ర | 219 |
| 62. | ఏక్ నజర్  చార్ సౌ షహర్ | 224 |
| 63. | తెలుగు సమాజం వెలుగునీడలు | 228 |
| 64. | రాజకీయ అధ్యయనానికి  దిశా నిర్దేశం | 233 |
| 65. | అవినీతి పడగనీడ- అంతర్జాతీయ సంస్థల క్రీడ | 237 |

**రెండవ భాగం** **242**

| | | |
|---|---|---|
| 66. | తెలుగు భాషా జ్యోతి గురజాడ "అసమ్మతి" | 243 |
| 67. | తాపీ ధర్మారావు కొత్తపాళీ | 246 |
| 68. | కుటుంబరావు సాహిత్య దీపిక | 252 |
| 69. | సజీవ సాహిత్యానికి ఉదాహరణ | 260 |
| 70. | సోవియట్ ప్రజల త్యాగాల హవిస్సు<br>వైహాయసాన విరిసిన 'ఇంద్రధనస్సు' | 262 |
| 71. | స్పందింప చేసే సాహిత్యం | 264 |
| 72. | అదవాన్ కథలు | 266 |
| 73. | సజీవ చిత్రణలు : సమగ్రతలేని సూత్రీకరణలు | 268 |
| 74. | మాజీ ప్రధాని మార్మిక కథనం ఇన్‌సైడర్ | 275 |
| 75. | గ్రామీణ జీవితం చూపే మూడు నవలలు | 279 |
| 76. | తెలుగు సాహిత్యంలో "కల్లోల క్షీణ దశాబ్దాల" సంపుటీకరణ | 282 |
| 77. | నాపాట నీనోట పలకాలిసిలకా! | 284 |
| 78. | చదవాల్సిన నవల 'కాలాతీత వ్యక్తులు' | 288 |
| 79. | 'మనసు' నవలల విహంగ వీక్షణ | 290 |

| | | |
|---|---|---|
| 80. | కథా పరిణామాన్ని విశ్లేషించే కథా సందర్భం | 293 |
| 81. | పాతికేళ్ల పరిణామ చిత్రణ ప్రయత్నం ”బాంధవ్యాలు” | 295 |
| 82. | అరాచకానికి పరాకాష్ట “హో!!” | 299 |
| 83. | సాహిత్యంలో స్త్రీవాద దర్శనం | 302 |
| 84. | అగ్నితరంగం | 304 |
| 85. | మహాకవి ఆత్మకథ : శ్రీశ్రీ అనంతం | 311 |
| 86. | చైనా విప్లవ సేనాని చూటే “జైత్రయాత్ర” | 315 |
| 87. | చరిత్రకు సజీవ చిత్రణం రాజకీయ పాఠాల దర్పణం | 318 |
| 88. | వ్యక్తిగత అంశాల కలబోత “ఇలా మిగిలేం” | 321 |
| 89. | టెర్రరిస్టు ఉద్యమ విశ్లేషణ | 325 |
| 90. | చారిత్రక, సైద్ధాంతిక దృష్టిలేని పాక్షిక విశ్లేషణలు | 329 |
| 91. | “ప్లెయిన్” స్పీకింగ్ | 336 |
| 92. | గతం–వర్తమానం–భవిష్యత్తుపై విచిత్ర పాఠాలు | 339 |
| 93. | మతతత్వం ప్రమాదం చరిత్ర, విశ్లేషణ | 346 |
| 94. | బుద్ధుడు–అంబేద్కర్–మార్క్సలపై శ్రుతి మించిన అతి తర్కం | 351 |
| 95. | చరిత్రపట్ల సముచిత వైఖరి ఉండాలి | 357 |
| 96. | ఆవేదనా? అపహాస్యమా? | 359 |
| 97. | ఆసక్తికరమైన ‘టీ.వి. ముచ్చట్లు’ | 361 |
| 98. | విస్తృత పత్రికల విహంగ వీక్షణం | 364 |
| 99. | పత్రికా పరిశీలనలో పాక్షిక దృష్టి ? | 367 |
| 100. | ‘దిద్దుబాటు’ భాషకు ప్రామాణికం : భావాలు పాక్షికం | 369 |
| 101. | మధ్యతరగతి మిధ్య “శూన్యం” | 374 |
| 102. | మైదానంలో లేని లోతులు చూడనేల? | 377 |
| 103. | ‘మహా’ పురుష పైత్యం! | 381 |

# పుస్తక నేస్తం... పుస్తక నేత్రం

**పు**స్తకాభిమానులకు ఎన్ని చదివినా తనివి తీరదు. ఇంకా ఇంకా చదవాలనే వుంటుంది. పైగా పుస్తక ప్రచురణ సులభతరమై పుంఖానుపుంఖంగా కొత్త పుస్తకాలు వెలువడుతున్న కాలం. రాజకీయ ఆర్థిక సామాజిక చారిత్రక కళా సాహిత్య తదితర అన్ని అంశాల పైనా అసంఖ్యాక గ్రంథాలు అందుబాటులో వుంటున్నాయి. అందరూ అన్ని కొనడం, చదవడం కూడా కష్టమే. ఒకవేళ కొన్నా చదవడానికి సమయం వుండదు. ఉన్న సమయాన్ని ఇష్టమైన లేదా అవసరమైన అధ్యయనం కోసం వినియోగించాల్సి వుంటుంది. ఇలాంటి నేపథ్యంలో ఏ పుస్తకంలో ఏముంది, చదవడం అవసరమా కాదా అని నిర్ణయించుకోవడానికి ఏవైనా పరిచయ గ్రంథాల అవసరం వుంటుంది. అలాగే కొన్ని పుస్తకాలపై వివాదాలు సాగుతుంటే దాంట్లో ఏముంటుందనే కుతూహలం కూడా కలుగుతుంది. అభిప్రాయం ఏర్పరచుకోవలసిన అవసరమేర్పడుతుంది. అభిరుచిని బట్టి ఒక రకమైన పుస్తకాలు ఎక్కువగా చదివే వారికి ఇతర పుస్తకాలను గురించి రేఖామాత్రంగానైనా తెలుసుకోవలసిన ఆగత్యం కలుగుతుంది. 100 పుస్తకాలు అన్న ఈ గ్రంథం అందుకు కొంత ఉపయోగపడుతుంది. వివిధ రంగాలకు సంబంధించిన పుస్తకాలపై సమీక్షలు, విమర్శలు పరిచయాలు పరామర్శలు ఇందులో వున్నాయి. సినిమాలు, చరిత్ర, భాష, పురాణాలు, రాజకీయాలు, సిద్ధాంత సమస్యలు, సృజన సాహిత్యం, మీడియా వగైరా విషయాలపై వచ్చిన పుస్తకాలను ఇందులో పరామర్శించవచ్చు. ఇవన్నీ ఒకసారిగా రాసినవి కాదు. ఒకే కోణంలో రాసినవీ కాదు. అందువల్ల వీటి రచనలో కూర్పులో తేడాలు వుంటాయి. కొన్ని లోతుగా విమర్శ చేస్తే మరికొన్ని స్థూలమైన పరిచయాలుగా వుంటాయి. రంగనాయకమ్మ బుద్ధుడూ అంబేద్కర్ మార్క్సిజం గురించి రాసిన పుస్తకంపై సమీక్ష ఒక సిద్ధాంత కోణంతో వుంటుంది. చంద్రబాబునాయుడు ప్లెయిన్ స్పీకింగ్‌పై మొదట్లోనే రాసిన విమర్శ ఉంది. అలాగే పి.వి. నరసింహారావు ఇన్‌సైడర్ నవలను కూడా

అనువాదానికి పూర్వమే సమీక్షించాను. తత్వశాస్త్ర గ్రంథాలు, చరిత్ర పుస్తకాలు వంటి వాటిని కావాలనే పరిచయం చేశాను. గాంధీజీ పెద్ద కొడుకు గురించిన కథనాలకు ఆయనకు సంబంధించిన పుస్తకంపై వచ్చిన సమీక్ష వివరణనిస్తుంది. ఇలా చెప్పాలంటే ఇందులో ప్రతి విమర్శ పరామర్శ వెనుక ఒక నేపథ్యం వుంది. ఇదంతా కూడా సందర్భాన్ని, సౌలభ్యాన్ని బట్టి చేసినదే తప్ప వేరే కారణాలు లేవు. గతంలో రాసిన వాటిని ఇప్పుడు సవరించే పని కూడా చేయలేదు.

ఈ రచనలు స్పందన బాగా పొందినవే. ఉదాహరణకు చలసాని ప్రసాద్ 'ఇలా మిగిలేం' పై నా విమర్శకు ఆయన నుంచే ఆమోదం లభించింది. ఏటుకూరి బలరామమూర్తి తన పుస్తకంపై విమర్శకు స్పందించి ఒక వివరణ లేఖ రాశారు. ఆరుద్ర, సి. నారాయణరెడ్డి, అద్దేపల్లి రామ్మోహనరావు, కడియాల రామ్మోహనరాయ్ మిరియాల రామకృష్ణ – ఇలా పలువురు పెద్దలు ఇందులోని విమర్శలను మెచ్చుకుంటూ రాశారు.

విషయాన్ని బట్టి పుస్తకాన్ని రెండు భాగాలుగా చేశాను. ఇది నాలాంటి సామాన్య పాఠకులను దృష్టిలో వుంచుకుని రాసిందే గాని మేధావుల కోసం కాదు. పుస్తకాలపై రాసిన వ్యాసాలు ఇంకా చాలా వున్నాయి. అందులో కొన్ని బాగా అవసరమైనవి కూడా. అయితే ఇప్పటికే పెద్దదైన కారణంగా దీన్ని ఇంతటితో సరిపెట్టి మిగిలినవి అవకాశాన్ని, ఆదరణను బట్టి మరో సంపుటంగా తీసుకువచ్చే ప్రయత్నం చేస్తాను.

"పుస్తకాలను ప్రేమించండి, అవి మీ జీవితాలను సుఖమయం చేస్తాయి. భయంకర బాధల ఉప్పెనలో ఉపశమనం సమకూరుస్తాయి" అని మాగ్జిం గోర్కీ అన్న వాక్యాలను స్మరించుకుంటూ పుస్తక ప్రియులందరికీ ప్రస్తుత సంపుటాన్ని సమర్పిస్తున్నాను.

"వీక్షణ – సమీక్షణ" అన్న పేరుతో రెండు ముద్రణలు వెలువడిన పుస్తకాన్ని గతంలో మా అమ్మా నాన్నలకు అంకితం చేశాను. ఇప్పుడు మరిన్ని కలిపి కొత్త పేరుతో తెస్తున్నందున ఆ అంకితం కొనసాగిస్తున్నాను.

ఈ సంపుటికి సహకరించిన మిత్రులకు, ఈ వ్యాసాలను తొలుత ప్రచురించిన సంపాదకులకు, ఆయా గ్రంథాల రచయితలకు నా కృతజ్ఞతలు.

**- తెలకపల్లి రవి**

# విజ్ఞాన యుగంలో విశ్వాసాలు




**విద్యా విజ్ఞానాలు ఇంతగా పెరిగినా సమాజంలో మూఢ నమ్మకాలు పెరుగుతున్నాయే గాని తగ్గడం లేదెందుకని చాలా మంది ప్రశ్నిస్తుంటారు. సెల్‌ఫోన్లు, కంప్యూటర్లు, టీవీలు వగైరాలతో పాటే పరమ ఛాందసులు కూడా ఆమోదించలేని స్థాయిలో వాస్తు నమ్మకాలు, నర బలులూ, చేతబడులూ, క్షుద్ర పూజలూ నిరాఘాటంగా సాగిపోవడానికి కారణమేమిటి? బాగా చదువుకున్న వాళ్లు కూడా మన పూర్వులకు ఇప్పటికన్నా ఎక్కువ జ్ఞానం వున్నట్టు వాదించడం ఎందుకు జరుగుతోంది? సమాజంలో శాస్త్ర సాంకేతిక విజ్ఞానానికి ప్రజల భక్తి విశ్వాసాలూ జీవన రీతులకూ మధ్య సంబంధం ఎలా వుంటుంది? ఈ ప్రశ్నలకు సమాధానమే డా.ఎస్.బాలచందర్ 'సమాజం- సైన్స్ సంప్రదాయం' అన్న పుస్తకం.**

**పు**స్తకంలోని ఆరు అధ్యాయాలు వేర్వేరు కోణాలను స్పృశించేవిగా వున్నాయి. 'సంప్రదాయం సైన్స్- విశ్వాసాలు' అన్నది మొదటి అధ్యాయం. మనం ఆధునిక వైజ్ఞానిక రంగంలో అనేక విధాల ప్రగతి సాధించిన మాట నిజమే. అయితే భారత సంస్కృతి, నాగరికత ప్రపంచంలోనే గొప్పదని, ఆధ్యాత్మిక, తాత్విక, సంగీత, సాహిత్య, గణిత, తర్క మీమాంస, ఖగోళ తదితర రంగాలన్నిటిలో మనం ఏ నాడో అగ్రస్థానంలో వున్నామని భావించడం సత్యదూరమని చెబుతుంది. మనలాగే పాశ్చాత్య దేశాలలోనూ మూఢనమ్మకాలున్నాయి. పిల్లి ఎదురైతే అపశకునమని, బల్లి ఫలానా చోట పడితే ఫలానా ఫలితమనీ, ఉదయం నిద్రలేవగానే ఎడమవైపు నుంచి దిగితే ఆ రోజంతా అశుభమని, కాకి అరిస్తే చుట్టాలు వస్తారని అనేక పొంతన లేని నమ్మకాలు మనకున్నాయి. పశ్చిమ దేశాల్లోనూ 13 అంకె,

వాటి గుణిజాలు కీడు చేస్తాయనీ, వంటింట్లో పాత్రలు శుభ్రం చేసేప్పుడు గుడ్డముక్క గాని చేజారితే అతిథులు వస్తారని, సాధు పురుషుల అస్తికలు లేదా వెంట్రుకలు వున్న పేటికను చుంబిస్తే రోగాలు నయమవుతాయని నమ్మకాలు వున్నాయి.

చదువు రాని వారు అసలు శాస్త్రాలు అర్థం చేసుకోలేక మూఢ నమ్మకాలకు లోబడిపోతారని కొందరు వాదిస్తుంటారు. కాని పండిత ప్రకాండులు కూడా ఇందుకు మినహాయింపు కారని రచయిత సోదాహరణంగా నిరూపిస్తారు. ప్రాచీన ఖగోళ శాస్త్రంలో అఖండుడైన వరాహమిహిరుడు కూడా తన 'బృహత్సంహిత'లో ఒక అధ్యాయం శకునాలకే కేటాయించాడు. పూర్వీకుల మాటలను వల్లె వేయడం తప్ప ఇందులో ఏమాత్రం సత్యం వుండదు. పశ్చిమ దేశాలలోనూ కోపర్నికస్, బ్రూనో వంటి శాస్త్రవేత్తలను వేధించి వారు పరిశోధించిన ప్రకృతి సూత్రాలను ప్రకటించకుండా చేసిన క్రైస్తవ చర్చి ఛాందస నిరంకుశత్వం ఇలాంటిదే.

ఇంద్రియాతీత గారడీ అనే రెండవ అధ్యాయంలో రచయిత 1980 నవంబరులో మహర్షి మహేష్ యోగి నిర్వహించిన అంతర్జాతీయ వేద విజ్ఞాన సదస్సు ప్రహసనాన్ని నిశితంగా విమర్శించారు. దేవుడు వున్నాడని గాని లేడని గానీ, నిరూపించడం సాధ్యం కాదనీ, అయితే దేవుని పేరుతో నయవంచనను మాత్రం అనుమతించరాదనీ చెప్పాడు. వేదాలకు, విజ్ఞాన శాస్త్రాలకు సంబంధించిన పదజాలాన్ని ఇష్టానుసారం ఉపయోగిస్తూ సంపన్నవర్గాలను ఆకర్షించి హంగామా చేసే తంతులన్నీ డాలర్ల వేటలో భాగమేనన్నారు. మహేష్ యోగి మతంలోకి మారిన వారిలో ఎక్కువ మంది క్రమశిక్షణా రాహిత్యానికి, విశృంఖల జీవితానికి పేరు మోసిన వారని కూడా విమర్శలున్నాయి. శాస్త్రజ్ఞులు, సంఘజీవితంలో ప్రముఖులు కూడా వీరికి వంత పాడటం విచారకరమైన వాస్తవం. మహేష్‌యోగి శిష్యులు 3000 మంది గాలిలో ఎగరడం స్వయంగా చూశానని పత్రికాధిపతి రామ్‌నాథ్ గోయెంకా కితాబునిస్తారు. ఇదే రీతిలో అమెరికాలోని ఆరిజోనాలో కూడా మౌపిన్ అనే సన్యాసి 1981 జూన్ 28న లక్షలాది మంది భక్తులు గాలిలో తేలుతూ స్వర్గారోహణ చేయగలరని చెప్పి మోసగించిన ఉదంతమూ వుంది.

'కర్మ-పునర్జన్మ' అన్నది మూడవ అధ్యాయం. హిందూ, బౌద్ధ, జైన మతాలన్నిట్లోనూ ఇలాంటి నమ్మకాలున్నాయి.. ఇప్పటి కష్ట నష్టాలన్నీ గతంలో చేసిన పాపాల ఫలితమని చెబుతుంటారు. కార్యా కారణ సంబంధాన్ని తప్పుగా అన్వయించినందునే ఇలాంటి వాదనలు వచ్చాయంటారు రచయిత. ఉదాహరణకు కొన్ని రకాల వ్యాధులకు పూర్వం మందులు లేనప్పుడు అవి వచ్చిన వారు మహా పాపాత్ములని అనుకునేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. అంటే పూర్వీకులందరూ ఎక్కువ పాపాత్ములని తీర్మానిద్దామా? పీడనకు గురయ్యేవారు కూడా తమ కర్మమిలా కాలిందని

సరిపెట్టుకునే ఘోరమైన పరిస్థితికి ఇదే మూలం. పునర్జన్మ గురించి మాట్లాడినట్టు వచ్చిన వార్తలను విశ్లేషించి అది మానసిక అస్వస్థత లేదా సమ్మోహన విద్య ప్రభావం అని తేల్చి చెబుతారు.

'ప్రాచీన భారతంలో వైమానిక శాస్త్రం, వేదాల నుంచి సైన్సును వెలికి తీయడం' అన్న తర్వాతి రెండు అధ్యాయాలలోనూ ఆయన వేదాల గురించిన అతిశయోక్తులనూ అసత్యాలనూ సశాస్త్రీయంగా తోసిపుచ్చారు. ఉదాహరణకు స్వామి శివశంకర తీర్థ యజుర్వేదంలోని శ్లోకాలకు తనదైన భాష్యం చెబుతూ వారికి విమానం గురించి తెలుసంటాడు. ఇందుకోసమే దయానంద సరస్వతి రుగ్వేద మంత్రాలను ఉటంకిస్తాడు. అయితే వీరిద్దరూ ఆ శ్లోకాలకు తమ సొంత భాష్యాలు చెబుతున్నారని రచయిత స్పష్టం చేస్తాడు. వేదాలనుంచి గ్రహించినట్టు చెబుతూ 1959లో హిందీ అనువాదంతో సహా వెలువడిన సంస్కృత గ్రంథం బృహద్ విమాన శాస్త్రం వాస్తవంలో కొత్తగా రాసిందేనని, పైగా దాన్ని రాసిన వ్యక్తి విద్యాపరమైన అర్హతలు కూడా తక్కువేనని నిరూపించారు. సున్నతో సహా సంఖ్యలు, రేఖా సూత్రాల విషయంలో మన ప్రాచీన గణితం గణనీయమైన విజయాలు సాధించినప్పటికీ తర్వాత వాటిని అధిగమించే పరిశోధనలు జరిగాయి. ఇలాంటి తరుణంలో వేద గణితాన్ని పట్టుకుని వేళ్లాడటం అనవసరమని చెబుతారు.

అంధ-అశాస్త్రీయ విశ్వాసాలను గురించి విశదీకరించిన రచయిత చివరిగా 'మన శాస్త్రవేత్తలు సామాజిక బాధ్యత కలిగిన వారేనా?' అని ప్రశ్నించే అధ్యాయం రాశారు. శాస్త్రజ్ఞులు తమ వ్యక్తిగత భావోద్వేగాలతో నిమిత్తం లేకుండా బాధ్యతలు నిర్వహించాలని కోరారు. వారు ప్రకృతి రహస్యాలను వెలికి తీయడంతో పాటు సామాజిక బాధ్యతను కూడా గుర్తించాలని ఐన్‌స్టీన్, బెర్ట్రాండ్ రస్సెల్ తదితరులను, నెహ్రూ మాటలను ఉటంకించారు. జ్యోతిష్యం శాస్త్రమేనని, ధ్యానంతో గాలిలో ఎగరవచ్చునని, ప్రార్థనలతో వానలు కురిపించవచ్చునని, శూన్యంలో నుంచి వస్తువులను సృష్టించవచ్చునని - ఇంకా ఇలాంటి అనేకానేక అంధ విశ్వాసాలను శాస్త్రజ్ఞులు నిష్కర్షగా ఖండించకపోతే ప్రజలను మోసగించేవారి పంటపండుతుందని హెచ్చరించారు. శాస్త్రీయతను సజీవ స్ఫూర్తిగా కలిగినవాడే నిజమైన శాస్త్రవేత్త అని నిర్వచించారు. ప్రకృతి వనరులను ఉపయోగించుకోవడంలోనూ, శాస్త్ర ఫలితాలు ప్రజలకు చేరకుండా అడ్డుకునే రాజకీయశక్తులను నిరోధించడంలోనూ, ప్రజల శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంచడంలోనూ వారు దీక్ష వహించాలంటూ ముగించారు. వాస్తవంలో ఈ పుస్తకం 1990లో రాసిన నాటికంటే ఇప్పుడు ఇలాంటి విపరీత ధోరణలు ఇంకా ముదిరిపోయాయి. అందుకే మరింత ఆసక్తికరమౌతుంది. అనువాదం సిహెచ్‌కెవి సత్యనారాయణ.

# 'వీరతెలంగాణా' వాస్తవాలివే!




**అసలు తెలంగాణా అంటే ఏమిటి? దాని చారిత్రిక నేపథ్యమేమిటి? మర్చిపోరాని దాని చరిత్ర ఏమిటి? తరచూ ప్రస్తావించబడే వీర తెలంగాణా సాయుధ పోరాటం పూర్వాపరాలేమిటి? అందులో ప్రజల పాత్ర, ప్రదర్శించిన ధైర్య సాహసాలు ఎలాంటివి? దానికి నాయకత్వం వహించిన కమ్యూనిస్టుల త్యాగాలు ఏమిటి? ఇంత గొప్ప పోరాటం ఏ పరిస్థితుల్లో విరమించబడింది? తెలంగాణా విమోచనగా చెప్పబడే పోలీస్ యాక్షన్ నిజ స్వరూపమేమిటి? అనేవి తెలుసుకోవడానికి సాటిలేని గ్రంథం పుచ్చలపల్లి సుందరయ్య రచించిన 'వీర తెలంగాణా విప్లవ పోరాటం గుణపాఠాలు'. తెలుగు ప్రజల పోరాట చరిత్రలో తెలంగాణా సమరానికి సాటిలేనట్టే పోరాట సాహిత్యంలో ఈ పుస్తకంతో పోల్చదగింది మరొకటి లేదేమో!**

**తె**లంగాణా సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన బృందంలో ఒకరైన సుందరయ్య గారు 1971లో ఆ పోరాట రజతోత్సవాల సందర్భంగా ఈ పుస్తకం ప్రచురించారు. ఆయన ఇంగ్లీషులో రాసిన గ్రంథం దాంతో పాటే తెలుగులోనూ వెలువడింది. ఎక్కువ భాగం వాసిరెడ్డి సత్యనారాయణ, మిగిలింది బొమ్మారెడ్డి, ఎ.పి.విఠల్ అనువదించారు. ఇప్పటికి ఆరు ముద్రణలు పొందింది. జాతీయపత్రికల ప్రశంసలే గాక అంతర్జాతీయ గుర్తింపు కూడా పొందిన ఈ గ్రంథం చైనీస్ భాషలో కూడా అనువదించబడింది. తెలంగాణా పోరాటంపై ఎవరు ఏ పరిశోధన చేయాలన్నా దీన్ని చూడకుండా కుదరనంత ప్రామాణిక రచనగా నిలిచిపోయింది. సిపిఎం ప్రధాన కార్యదర్శిగా

బాధ్యతల్లో తలమునకలవుతూనే సుందరయ్య ఎప్పటి నుంచో జాగ్రత్త చేసిన అప్పటి పత్రాలు నివేదికలు వగైరాలను క్షుణ్ణంగా శోధించి రచన చేశారు. సాధారణ రాజకీయ గ్రంథంగా గాక ఒక సాధికార రచనగా తీర్చి దిద్దారు. పుస్తకానికి రాసిన ముందుమాటలోనూ, ఉపోద్ఘాతంలోనూ ఆయన రచనకు అనుసరించిన పద్ధతులను, పోరాట నేపథ్యాన్ని తెలియజేశారు. ఈ పుస్తకంలో మూడు భాగాలున్నాయి.

'హైదరాబాదు సంస్థానం: దాని సాంఘిక రాజకీయ పూర్వరంగం' అన్న తొలి అధ్యాయంతో మొదటి భాగం ప్రారంభమవుతుంది. చిట్టచివరి మొగలాయి చక్రవర్తి మరణానంతరం నైజాంలు ఏర్పాటు చేసింది హైదరాబాదు సంస్థానం. మహారాష్ట్రలోని బేరార్, కోస్తా రాయలసీమ జిల్లాలు నైజాం నవాబు బ్రిటిష్ వారికి ధారాదత్తం చేసిన తర్వాత సంస్థానం 83 వేల చదరపు మైళ్ల విస్తీర్ణం వుంటుంది. ఇందులో సగం హైదరాబాదు. ఎనిమిది జిల్లాల తెలంగాణా ప్రాంతం, అయిదు జిల్లాల మరాట్వాడా ప్రాంతం, మూడు కన్నడ జిల్లాలు వుంటాయి. 1951 జనాభా లెక్కల ప్రకారం 90 లక్షల మంది తెలుగువారు, 45 లక్షల మంది మరాఠీలు, 20 లక్షల మంది కన్నడికులు. ఉర్దూ మాట్లాడేవారు 21 లక్షలు. సంస్థానంలోని ఏ భాగంలోనూ ఉర్దూ మెజారిటీ కాదు. అలాగే మతపరంగానూ ముస్లిములు మైనారిటీనే. అయినా నైజాం ముస్లిం కావడం వల్ల ఆ మతానికి చెందిన వారికే పెత్తనం అప్పగించడంతో పాటు ఉర్దూ భాష అన్ని స్థాయిలలో అధికార భాషగా చలామణి అవుతుండేది. ఇతర ప్రజాస్వామిక హక్కులు కూడా వుండేవి కావు. ఈ పరిస్థితుల్లో నూటికి ఆరుగురు మాత్రమే అక్షరాస్యులుగా వుండేవారు.దీనికి తోడు భయానకమైన భూస్వామ్య పీడన, వెట్టిచాకిరీ ప్రజలను పీల్చిపిప్పి చేశాయి.

నైజాంకు ఆయన తాబేదార్లయిన దేశ్‌ముఖు దొరలకు(భూస్వాములకు) వేల ఎకరాల భూమి, సకల వైభోగాలు వుంటే అశేష ప్రజానీకం వారికి వెట్టిచాకిరీ చేయడంలో మగ్గి పోతుండేవారు. ఉదాహరణకు విసునూరు దేశ్‌ముఖుకు 40 వేల ఎకరాలు, కల్లూరు దేశ్‌ముఖ్‌కు లక్ష ఎకరాలు, జన్నారెడ్డి ప్రతాపరెడ్డికి లక్షా యాభై వేల ఎకరాలు వుండేది. అయినా గ్రామీణులు వారికి వెట్టిచాకిరి చేస్తూ క్రూర నిర్బంధాన్ని భరించవలసిన స్థితి. ఈ నేపథ్యమంతటినీ పుస్తకం చాలా వివరంగా చారిత్రిక ఆధారాలు, సంఖ్యా వివరాలతో సహా చెబుతుంది. దాన్ని ఒక్కసారి చదివితే నైజాంకు భజన కీర్తనలు పాడేవారి బండారం బట్టబయలవుతుంది. ఇందుకు వ్యతిరేకంగా కనీస ప్రజాస్వామిక హక్కుల కోసం ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో మొదలైన సంస్కరణోద్యమం క్రమంగా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/100+Pustakalu+Paramarsa+Vimarsa**

* * *